ప్రేమించిన యువతితో

పెండ్లి కాలేదని..

దుండిగల్, ఏప్రిల్ 13: ప్రేమించిన యువతితో పెండ్లి కాలేదని మానసికంగా కృంగిపోయిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన తన్వీర్‌ఖాన్(27) మూడు నెలల కిందట ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చాడు. గాజులరామారం సర్కిల్ పరిధి, సూరారం కాలనీ, దయానంద్‌నగర్‌లో ఉంటున్న తన మేనమామ వద్ద నివాసం ఉంటూ పెయింటింగ్ పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. అయితే శుక్రవారం రాత్రి తన గదిలోకి వెళ్లి తాళం వేసుకున్న అతడు ఇంట్లో వాళ్లు ఎంత పిలిచినా డోర్ ఓపెన్ చేయలేదు. దీంతో కిటికీలో నుంచి చూడగా.. అప్పటికే అతడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తన్వీర్‌ఖాన్‌కు మూడేండ్ల కిందటే పెండ్లి కాగా, ఓ కూతురు కూడా జన్మించింది. అయితే పెండ్లికి ముందే అతడికి సొంత ప్రాంతంలో ఓ యువతితో ప్రేమలో పడగా కుటుంబసభ్యులు ఆమెను కాదని వేరే యువతితో వివాహం చేశారు. అప్పటి నుంచి తన్వీర్‌ఖాన్ మానసికంగా ఇబ్బంది పడుతున్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫంక్షన్ అంటే వస్తాడు..

పైసలివ్వకపోతే వేధిస్తాడు

ఫేస్‌బుక్ ఫేక్ ఐడీ ద్వారా .. మూత్రశాలల్లో కాల్‌గర్ల్స్ పేరుతో ఫోన్ నంబర్లు ప్రదర్శన నిందితుడిని అరెస్ట్ చేసిన సైబర్‌క్రైమ్ పోలీసులు

నిందితుడు స్వామి

సిటీబ్యూరో, ఏప్రిల్ 13(నమస్తే తెలంగాణ): అడిగినంత డబ్బు ఇవ్వకపోతే ఫేస్‌బుక్‌లో ఫేక్ ఐడీతోపాటు మూత్రశాలల్లో బాధితుల ఫోన్ నంబర్లు ప్రదర్శిస్తూ వేధింపులకు గురిచేస్తున్న ఓ వ్యక్తిని నగర సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... అనంతపూర్ జిల్లాకు చెందిన వన్నూరు స్వామి(34) ఉపాధి నిమిత్తం కొన్నిరోజుల కిందట నగరానికి వలస వచ్చి, యూసుఫ్‌గూడలో నివసిస్తున్నాడు. వివాహాలు, ఇతర శుభకార్యాలలో క్యాటరింగ్ బాయ్స్‌ను సరఫరా చేస్తూ జీవనం సాగిస్తున్న స్వామి, ముందుగా తక్కువ ధరకు క్యాటరింగ్ బాయ్స్‌ను సరఫరా చేసేందుకు నిర్వాహకుల నుంచి ఒప్పందం కుదుర్చుకుంటాడు. ఫంక్షన్ ముగిసిన తరువాత రెట్టింపు డబ్బులు ఇవ్వాలని నిర్వాహకులను డిమాండ్ చేస్తాడు. అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే ఫంక్షన్ జరిపిన వారికి సంబంధించిన ఫోన్ నంబర్లను నకిలీ ఐడీతో సృష్టించిన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేస్తాడు. అంతటితో ఆగకుండా కాల్ గర్ల్స్ పేరుతో ఫంక్షన్ జరిపిన వారికి సంబంధించిన మహిళల ఫొటోలు, ఫోన్ నంబర్లను పోస్ట్ చేస్తూ వేధిస్తాడు. అంతటితో ఆగకుండా మెట్రో రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్‌లు, ఇతర పబ్లిక్ ప్రాంతాల్లో ఉండే మూత్రశాలల్లో సైతం కాల్ గర్ల్స్ పేరుతో మహిళల ఫోన్ నంబర్లను ప్రదర్శిస్తాడు. ఈ క్రమంలోనే సికింద్రాబాద్, బోయిన్‌పల్లిలో నాలుగ రోజుల కిందట జరిగిన ఓ రిసెప్షన్‌లో పనిచేసేందుకు 13 మంది క్యాటరింగ్ బాయ్స్‌ని పంపేందుకు స్వామి అంగీకరించాడు. ఒక్కో బాయ్‌కి రూ.550చొప్పున 13మందికి రూ.7150ను ఒప్పుకున్నాడు. అయితే ఫంక్షన్ ముగిసిన తరువాత రూ.7,150కి బదులు రూ.15,000 కావాలని పట్టుబట్టాడు. అందుకు ఫంక్షన్ నిర్వాహకులు ససేమిరా అనడంతో ఫంక్షన్ నిర్వాహకుడితోపాటు అతడి భార్య, ఇతర కుటుంబసభ్యులకు ఫోన్‌లు చేసి, అసభ్య పదజాలంతో వేధించడం మొదలు పెట్టాడు. అంతటితో ఆగకుండా కాల్ గర్ల్స్ అంటూ మహిళల ఫొటోలు, ఫోన్ నంబర్లను ఫేస్‌బుక్‌లో పోస్టు చేయడంతోపాటు నగరంలోని మెట్రో స్టేషన్లలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్‌లో గోడలపై రాశాడు. దీంతో బాధిత మహిళలకు పెద్దఎత్తున గుర్తు తెలియని వ్యక్తుల నుంచి అసభ్యకరమైన ఫోన్ కాల్స్, వేధింపులు ఎదురవుతున్నాయి. వేధింపులు తాళలేక బాధితులు ఆత్మహత్య చేసుకునేలా నిందితుడు పలు రకాలుగా వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో బాధితులు నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడు మరో 11 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురి మృతి

పలువురికి తీవ్రగాయాలు

మన్సూరాబాద్, ఏప్రిల్ 13: వేర్వేరు ప్రాంతాల్లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. రోడ్డుపక్కన నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు వృద్ధులు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా, చిలకూరు మండలం, బేతవోలు గ్రామానికి చెందిన సడే వీరయ్య(78), హయత్‌నగర్, సూర్యానగర్‌కాలనీకి చెందిన సుంకర మొగ్గయ్య(60), సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం, నయనగార్ గ్రామానికి చెందిన సడే జగదీశ్ (49) అనే ముగ్గురు బంధువులు. వీరిలో సడే వీరయ్య, జగదీశ్‌లు అనారోగ్యానికి గురి కావడంతో ఆస్పత్రిలో చూపించేందుకు శుక్రవారం రాత్రి నగరంలోని హయత్‌నగర్, సూర్యానగర్‌కాలనీలో నివాసముండే సుంకర మొగ్గయ్య ఇంటికి వచ్చారు. అయితే వీరిని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చూపించేందుకు శనివారం ఓలా కారులో సడే వీరయ్య, సుంకర మొగ్గయ్య, సడే జగదీశ్ బయలుదేరారు. అయితే ఉదయం 6 గంటలకు సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియం సమీపంలోని ప్రభుత్వ పెట్రోల్ బంకు వద్ద ఓ లారీ డ్రైవర్ నడి రోడ్డుపై లారీని నిలిపాడు. ఇది గమనించని క్యాబ్ డ్రైవర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మొగ్గయ్య అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలపాలైన వీరయ్యను ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన జగదీశ్‌ను, ఓలా క్యాబ్ డ్రైవర్‌ను వనస్థలిపురంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన మొగ్గయ్య, వీరయ్య మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు వీరయ్య బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియం సమీపంలో జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న కారు

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు..

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13: రోడ్డుపై ద్విచక్ర వాహనం యూటర్న్ తీసుకుంటుండగా అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతినగర్‌లో తలశీల బాబురావు(66) కిరణా షాపు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే బాబురావు శనివారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై భరత్‌నగర్ కూరగాయల మార్కెట్‌కు వెళ్లాడు. ఉల్లిగడ్డలు, కూరగాయలు తీసుకుని బైక్‌పై తిరిగి ప్రగతినగర్‌కు వస్తుండగా జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ మెట్రో పిల్లర్ నంబర్ 741 వద్ద యూటర్న్ తీసుకుంటుండగా అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో తీవ్రగాయాలు కావడంతో సమీపంలోని వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడి కొడుకు రమేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు కార్లు ఢీకొని ఇద్దరు..

సాగర్ రహదారి గుర్రంగూడ వద్ద జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన స్విఫ్ట్ కారు

వనస్థలిపురం, ఏప్రిల్ 13: నిద్రమత్తులో రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. శనివారం తెల్లవారుజామున నల్గొండ జిల్లా మల్లెపల్లికి చెందిన ఇస్లావత్ దస్రు(26) తన క్రెటా కారులో బీఎన్‌రెడ్డినగర్ నుంచి తుర్కయంజాల్ వైపునకు వెళ్తున్నాడు. నిద్రమత్తులో ఉన్న దస్రు వేగంగా వచ్చి గుర్రంగూడ యూటర్న్ వద్ద డివైడర్‌కు ఢీకొట్టాడు. అనంతరం తుర్కయంజాల్ నుంచి బీఎన్‌రెడ్డినగర్ వైపు వస్తున్న స్విఫ్ట్ కారును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో స్విఫ్ట్ కారులో ప్రయాణిస్తున వనస్థలిపురానికి చెందిన బొల్లం ప్రణయ్‌కుమార్(29), కుంచాల రవీందర్ బాబు(30) అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టమునకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా కండక్టర్‌పై దాడి

సైదాబాద్, ఏప్రిల్ 13(నమస్తే తెలంగాణ): మిథాని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న మహిళా కండక్టర్‌పై ఓ యువకుడు దాడి చేశాడు. ఈ ఘటన శనివారం సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మిథాని డిపో బస్సు కోఠి నుంచి కంచన్‌బాగ్‌కు వెళ్తుండగా చంచల్‌గూడ చౌరస్తాలో బస్సు ఎక్కిన అవినాష్ సైదాబాద్ వద్దకు రాగానే మహిళా కండక్టర్ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆమె ప్రతిఘటించి తోటి ప్రయాణికుల సాయంతో తప్పించుకున్నది. బస్సులోని ప్రయాణికులు, డ్రైవర్ పర్వతాలు సాయంతో ఆ యువకుడిని సైదాబాద్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్రః 9392468282, 8333030227. NT-327882

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ *18/5, 8 జ్యోతి, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 చార్‌ధామ్ బద్రీ, కేదార్ 14రో॥ *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847 NT-327893

★మహదేవ టూర్స్: చార్‌ధామ్ యాత్ర 26 మే, జోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదీవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

PLOT FOR SALE

★బీబీనగర్ to అనంతారం, కేసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్రః 9666695886. NT-327994

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

PLOT FOR SALE

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్రః 9949695027. NT-311878

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

★VIJAYAWADA HIGH WAY HMDA & RERA APPROVED FULLY DEVELOPED VILLA OPEN PLOTS 50ACRES BEFORE IN CHOUTPAL UNDER MUNICIPALITIE Call: 9989032598 NT-327997

★రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గర, అబ్దుల్లాపూర్‌మెట్ X రోడ్, కావాడిపల్లి రోడ్‌లో HMDA లేఔట్ All Devps., Gated Community వెంచర్, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. బ్యాంక్ లోన్. సంప్రః 7095344396. NT-319999

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-716

★Narapally Opp. Nalla Malla Reddy Eng. College 200 Sq.Yds. East Facing Plot for Sale. Contact: 9247731478 NT-327898

కమర్షియల్ ప్రాపర్టీ SALE

★ABIDS Surylok Complex, 600 Sft. N/F, Ground Floor Shop for Sale. Suitable: Showroom, Office, Stationary & Beauty Parlour etc. Parking for Staff, Client's: 9849039094. NT-311822

HMDA పరిధిలో

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్రః 6309771255. NT-328115

PLOTS AND HOUSES FOR SALE

★*Plots and Houses for Sale*. Location: Nagi Reddy Colony, Kistamma Enclave, Alwal, Hyd. *8328121841*. NT-327880

HOUSE FOR SALE OR RENT

★Independent House for Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

HOUSE FOR SALE

★పహాన్ చెరువు దగ్గర ఇండ్రేశంలో 144 చ॥గ॥లో రెడీ టూ అక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

★KUNTLOOR, GVR Colony, Beside Central Nursery, N/F, 2 BHK Inde House sale, all amenities. 30 Feet Road. 100 % Vastu. 70 Lakhs Negot : 8688813460 NT-311824

★బిల్‌సుభ్‌నగర్ ఏరియాలో 130 గజాల స్థలంలో నిర్మించబడిన ఇండిపెండెంట్ హౌస్ కావలెను. రన్నింగ్ కండిషన్‌లో ఉన్న హాస్టల్ లీజుకు తీసుకోబడును. Ph: 7670882526. NT-327988

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-717

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★అర్జెంటుగా (డైలీ) పేమెంట్ క్యాటరింగ్ బాయ్స్ కావలెను. 1,000-2000/-, (తెలుగు) మాట్లాడే టి॥ కాలర్, సె॥ గార్డ్స్ స్టాఫ్ కావలెను. స్పాట్ జాయినింగ్ (All Areas). Ph: 6309433980, 7396900132. NT-327998

★కోఠిలోగల టిఫిన్ సెంటర్‌లో పని చేయుటకు హాస్‌కీపింగ్ M/F కావలెను. సైదాబాద్, సాగర్ రింగ్ రోడ్, హయత్ నగర్‌లో ఆయాలు, వార్డు బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, కొత్తపేటలో పేషెంట్ కేర్ కావలెను. 8374963797. NT-340413

★RTC X రోడ్స్ అశోక్ నగర్, బాయ్స్ హాస్టల్ వంటశాలలో వంట మనుషులుగా స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి+ భోజనం. ఫోన్: 9292101119 NT-311982

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311823-All

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326. NT-136-All

SECURITY GUARDS & DRIVERS

★ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయడానికి సెక్యూరిటీ సిబ్బంది పురుషులు మరియు స్త్రీలు కావలెను 12 గంటలు జీతం: 13K to 14K మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. 16K జీతం. మదినగూడ, చింతల్, బీఎన్ రెడ్డి, ఎస్ రావు నగర్. ఫోన్: 8500199996. NT-327891

FACULTY TEACHERS

★Req. Pre-primary, Primary & High School Teachers for all subjects. Beside TKR College, LB Nagar, Qual: Any Degree, Sal: 12K-16K, Con: 9618253290, 7680803231 NT-339451

CHANGE OF NAME

★I, YELLALA MADHAVI, D/ o. Late HRUSHI KESHAVA VARMA, Qualification: SSC Designation: Housewife Shall henceforth be known as AMARAVATHI MADHAVA LAKSHMI, W/o. YELLALA SATYA SRIKANTH RAJU, for the purpose of correction of wrong entries occurred in School Records due to parental mistake. NT-340417

★I, ALI KHAN MUJAHED, S/o. MOIN ALI KHAN, R/o. 16-3-419/A. Chanchalguda, Malakpet, Hyderabad 500024, Telangana. changed my name as MUJAHED ALI KHAN NT-311825

★I, T.VENKATA NARASA REDDY R/o. H.No. 95F, Janapriya Nagar, Miyapur. I Changed my Son Name From CHETAN SAI AAHLADH TO CHETAN SAI AAHLADH THANIGUNDALA AS AADHAR. NT-311887

★I, SRINU REDDY SAGA, S/o. RAJI REDDY SHAGA, R/o. H.No. 2-22, Panthangi village, Choutuppal Mandal, Rachakonda-Yadadri-508252, Telangana. changed my name as SRINIVAS REDDY SHAGA NT-311826

★I, LINGA REDDY SAGA, S/o. SRINIVAS REDDY SHAGA, R/o. H.No. 2-22, Panthangi village, Choutuppal Mandal, Rachakonda-Yadadri - 508252, Telangana. changed my name as LINGA REDDY SHAGA NT-311826

★I, ANASUYA SAGA, W/o. SRINIVAS REDDY SHAGA, R/o. H.No. 2-22, Panthangi village, Choutuppal Mandal, Rachakonda-Yadadri-508252, Telangana. changed my name as ANASUYA SHAGA NT-311826

★I, SWATHI SAGA, W/o. LINGA REDDY SHAGA, R/o. H.No. 2-22, Panthangi village, Choutuppal Mandal, Rachakonda-Yadadri-508252, Telangana. changed my name as SWATHI SHAGA NT-311826

★I, MAHENDER JAIN S/o. KANTI LAL, 5-3-831/1/2/3, F5, SRI SAI RESIDENCY, GOSHAMAHAL, BEGUM BAZAR, HYDERABAD, CHANGED NAME AS MAHENDRA KUMAR JAIN. NT-328328

★I, SHOBHA JAIN W/o. MAHENDRA KUMAR JAIN, 5-3-831/1/2/3, F5, SRI SAI RESIDENCY, GOSHAMAHAL, BEGUM BAZAR, HYDERABAD, CHANGED NAME AS SHOBHA DEVI. NT-328326

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
ఉప్పల్, తార్నాక : 9182777806
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

అగ్నిమాపక శాఖ రూపొందించిన ఫైర్ సర్వీసెస్ వీక్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రాచకొండ సీపీ తరుణ్‌జోషి

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

రాచకొండ సీపీ తరుణ్‌జోషి

మన్సూరాబాద్, ఏప్రిల్ 13: వేసవిలో జరిగే అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీ తరుణ్‌జోషి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ శాఖ ద్వారా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఫైర్ సర్వీసెస్ వీక్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఎల్బీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ తరుణ్‌జోషి అగ్ని మాపక శాఖ రూపొందించిన ఫైర్ సర్వీసెస్ వీక్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ తరుణ్‌జోషి మాట్లాడుతూ.. నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్‌లతో పాటు ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, హయత్‌నగర్ ఫైర్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, సిబ్బంది బాలరాజు, చంద్రశేఖర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇటికల వెంకటేశ్వర్లు (ఫైల్)

తాను మరణిస్తూ..

మన్సూరాబాద్, ఏప్రిల్ 13: బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి తాను మరణిస్తూ మరికొందరికి ప్రాణం పోశారు. వివరాల్లోకి వెళ్తే.. నల్గొండ జిల్లా, నూతనకల్ మండలం, అలుగునూరు గ్రామానికి చెందిన ఇటికల వెంకటేశ్వర్లు(35) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 9వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో అపస్మారక స్థితికి చేరుకున్న వెంకటేశ్వర్లును కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. అయితే ఈనెల 11న వెంకటేశ్వర్లు బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించి జీవన్‌ధాన్ సంస్థ ప్రతినిధులకు సమాచారం అందించారు. వారు ఇటికల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులను కలుసుకుని అవయవదానంపై అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలోనూ వారు మరికొందరికి ప్రాణం పోసేందుకు ముందుకు వచ్చారు. వెంకటేశ్వర్లుకు చెందిన రెండు కిడ్నీలు, లివర్, రెండు కార్నియాలను దానం చేశారు.

జేఎన్‌టీయూహెచ్‌లో అగ్నిమాపక వారోత్సవ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వీసీ కట్టా నర్సింహ రెడ్డి, డీఎఫ్‌వో గిరిధర్‌రెడ్డి, ఏడీఎ